ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ రాం సుందర్‌రెడ్డి
ఉత్సవ ఏర్పాట్ల పై కలెక్టర్ తో చర్చించిన ఎం.పి, ఎమ్మెల్యే
పంట నష్టాలను వేగంగా అంచనా వేయాలి : ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం ఉత్సవాల ఏర్పాట్ల పై పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసన సభ్యులు పూసపాటి అదితి గజపతి రాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ని కలెక్టర్ ఛాంబర్ లో కలిసి ఉత్సవాల పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , వెన్యూ ఇంచార్జ్ అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మవారి గుడి నుండి బొంకుల దిబ్బ వరకు నిర్వహించే ర్యాలీని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత హాజరై, ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులంతా ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కలెక్టర్ కోరారు. బొంకుల దిబ్బ వద్ద ప్రారంభం అయిన తర్వాత మిగిలిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎం.పి, ఎం.ఎల్.ఏ జిల్లా కలెక్టర్ ను అభినందించారు.భారీ వర్షాలకు దెబ్బ తిన్న పంటల నష్టాలను వేగంగా అంచనా వేసి పూర్తి స్థాయి నివేకను ప్రభుత్వానికి పంపాలని ఎం.పి అప్పలనాయుడు కలక్టర్ ను కోరారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను , చెరువు గేట్లను వెంటనే పునరుద్ధరించాలని తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్రలో జిల్లాకు 2 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు

విశాలాంధ్ర -విజయనగరం: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (SASA) కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025ను ప్రకటించిందని, అందులో భాగంగా మన జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు 48 జిల్లాస్థాయి అవార్డు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. గురువారం గాంధీ జయంతి వేడుకలు అనంతరం నిర్వ హించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ తడి-పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ తగ్గింపు, RRR (Reduce, Reuse, Recycle), సుస్థిర పద్ధతులు వంటి ప్రమాణాలపై నిర్వహించిన రేటింగ్ ఆధారంగా అవార్డుల ఎంపిక జరిగిందన్నారు. అందులో స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు విభాగంలో ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం, స్వచ్ఛ మున్సిపాలిటీలు విభాగంలో (50 వేల నుండి ఒక లక్ష జనాభా) బొబ్బిలి మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక కాగా జిల్లాస్థాయి అవార్డులకు 48 మంది ఎంపికయ్యారని కలెక్టర్ వివరించారు. అవార్డులకు ఎంపికైన వారందరికీ ఈనెల ఆరవ తేదీన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి అవార్డులలో బెస్ట్ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్లుగా బాడంగి మండలం తెంటు వలస పంచాయతీ నుండి బి భీమయ్య దాసు, విజయ నగరం మండలం చెల్లూరు పంచాయతీ జి అప్పన్న, చీపురుపల్లి మండలం కర్లాం పంచాయతీ నుండి బి అప్పలస్వామి, ఎల్ కోట మండలం పోతం పేట పంచాయతీ నుండి బోర దేముడు, గజపతినగరం మండలం గజపతినగరం పంచాయతీ నుండి డి మహంకాళి ఎంపిక కాగా బెస్ట్ స్వచ్ఛత ఎన్జీవో గా స్పార్క్ సొసైటీ ఎంపికైందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బెస్ట్ స్వచ్ఛత వారియర్స్ గా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అడ్డాకుల కృష్ణారావు, దశమంతుల భాస్కరరావు, బొబ్బిలి మున్సిపాలిటీ నుండి బంగారి నాగరాజు, రాజాం మున్సిపాలిటీ నుండి పడాల వెంకటి, నెల్లిమర్ల మున్సిపాలిటీ నుండి పి పైడిరాజు ఎంపిక కాగా స్వచ్ఛ అంగన్వాడీలుగా భూసాయ వలస, గొల్లల వలస, జామి, మదనాపురం, రాకోడు అంగన్వాడి కేంద్రాలు ఎంపికయ్యాయని తెలిపారు. స్వచ్ఛ బస్ స్టేషన్గా రాజాం బస్ స్టేషన్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయంగా బొబ్బిలి సబ్ ట్రెజరీ ఆఫీస్ ఎంపిక య్యాయి. అదేవిధంగా స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా బాడంగి మండలం ఆకుల కట్ట, బొండపల్లి మండలం అంబటివలస, విజయనగరం మండలం ద్వారపూడి, భోగాపురం మండలం నందిగామ, గజపతినగరం మండలం తుమికాపల్లి ఎంపిక అయ్యాయని, స్వచ్ఛ ఆస్పత్రులుగా పూసపాటి రాగా పిహెచ్సి, రాజాం ఏరియా ఆసుపత్రి, గరివిడి పీహెచ్సీ ఎంపికయ్యాయి. అదేవిధంగా స్వచ్ఛ హాస్టల్స్‌గా పెరుమాలి సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్, చీపురుపల్లి బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్, బొబ్బిలి జి టి డబ్ల్యు ఆశ్రం స్కూల్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఇండస్ట్రీస్ విభాగంలో ఎస్ఎంఎస్ ఫార్మా సిటికల్స్, ధనిక ఆక్వా ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, మహి ఎడిబుల్ ఆయిల్స్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ మున్సిపాలిటీగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ గా వేపాడ గురుకులం, స్వచ్ఛ రైతుబజార్గా ఎస్.కోట రైతు బజార్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ స్కూల్స్ విభాగంలో రంగరాయపురం ఎంపీపీ స్కూల్, కొత్తపేట స్వామి వివేకానంద ఎంపీపీ స్కూల్, కుమరాం కేజీబీవీ, కొట్టక్కి జడ్పీ హైస్కూల్, కొత్తవలస అర్ధనాపాలెం ఏపీఎంఎస్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఎస్ఎల్ ఎఫ్ విభాగంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అమ్మ జ్యోతి పిఎస్‌పిపిఎస్ లిమిటెడ్, బాబామెట్ట పి ఎస్ ఎస్ పి పి పి లిమిటెడ్, వైయస్సార్ అర్బన్ ఐకెపి పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం ఎంపికయ్యాయి. స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్లుగా విజయనగరం మండలం ద్వారపూడి, గజపతినగరం మండలం కాలం రాజుపేట, బాడంగి మండలం ముగడ, డెంకాడ మండలం పినతాడివాడ, గుర్ల మండలం పోలయవలస ఎంపికయ్యాయి అని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలిపారు.

కొత్తపెంటలో నీట మునిగిన అరటి పంటను ఎమ్మెల్యే బేబీనాయన పరిశీలన

విశాలాంధ్ర-బొబ్బిలి : దసరా పండుగ రోజు వీచిన గాలి, వర్షం కారణంగా మండలం కొత్తపెంట గ్రామంలో ఉన్న అరటితోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయ. చేతికి అందివచ్చిన పంట నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే. కే.రంగారావు (బేబీ నాయన) వ్యవసాయ శాఖ అధికారులను తీసుకునివెళ్ళి పంట నష్టాన్ని పరిశీలన చేశారు. ప్రభుత్వం తమ కష్టాన్ని చూసి తగిన భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరగా, సంబంధిత శాఖ పై అధికారులతో మాట్లాడి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బేబీనాయన వెంట గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారి మజ్జ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి పర్యటన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీ, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వరరావు పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో టి.బి.ఆర్ థియేటర్ రోడ్డులో పర్యటించారు. ఈనెల 2 నకురిసిన భారీ వర్షాలకు జలమయమైన టిబిఆర్ థియేటర్ రోడ్డును పరిశీలించారు. ఈ ఏరియా కు పైన ఉన్నటువంటి పొలాలలో గండి ఏర్పడి దిగువకు నీరు ప్రవహిస్తున్నట్లుగా గుర్తించి జెసిబి తో ఛానల్ తవ్వించి నీటిని భైరవ సాగరం చెరువులోకి వెళ్ళేటట్లుగా ఏర్పాటు చేశారు. రోడ్డుపైన ఉన్నటువంటి నీటిని భైరవ సాగరం చెరువులోకి మళ్లించే పనులను పరిశీలించి వారికి సూచనలు జారీ చేశారు.వర్షాలు కురుస్తున్నందున పురపాలక సంఘ పరిధిలో గల ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాల్సిందిగా ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కమిషనర్ ఎల్. రామలక్ష్మి కోరారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా ఆ మహాత్మునికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయనకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. జాతిపిత ఆలోచనలు, సత్యం-అహింస సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలదండలు అర్పించారు.

నేడు ఆటో డ్రైవర్ల సేవలో...

-16,312 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి - కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: ఈనెల నాలుగవ తేదీ శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం స్థానిక మోసానిక్ టెంపుల్ ప్రాంగణంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యులు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా 16312 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని, ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

జిఎస్టి తగ్గుదలతో ఉపయోగాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కిమిడి

విశాలాంధ్ర-చీపురుపల్లి : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి లో వైశ్య వర్తక కల్యాణ మండపంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు కమిటీ కళా వెంకట్రావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జి.ఎస్.టి , తగ్గుదల ఉపయోగాలను గ్రామస్తులకు వివరించారు.. తధనంతరం వివిధ వ్యాపార దుకాణాలు కు ట్రాక్టర్ పై ర్యాలీగా వెళ్లి కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై ప్రతి ఒక్కరికి ఆయన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా.. కళావెంకట రావు మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డిఏ ప్రభుత్వం. మంచి బహుమతి అందజేసింది అన్నారు.. ప్రతి కుటుంబానికి 15,000 వేలు వరకు ఆదా!.వినియోగదారుల వస్తువులపై జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గించడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, డీష్ వాషర్లు వంటి 375 వస్తువులు ఇప్పుడు మరింత సరసమైన ధరల్లో అందుబాటులోకి రానున్నాయి అన్నారు...ఈ నిర్ణయం మధ్యతరగతి కుటుంబాలకు గృహ సౌకర్యాలను సులభతరం చేయడమే కాకుండా జీవన ప్రమాణాన్ని పెంపొందిస్తుంది అని అన్నారు. , దేశీయ తయారీ పరిశ్రమకు ఊతమిచ్చి వినియోగదారుల డిమాండ్‌ను పెంచడంలో కూడా సహాయపడుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు. తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు రౌతు కామ నాయుడు, నారాయణరావు గవిడి నాగరాజు, పొట్నూరు నర్సింగరావు పొట్నూరు త్రినాధరావు,, ప్రభాకర్ రావు కూటమి నాయకులు, అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోవా గవర్నర్ ను కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ..

విశాలాంధ్ర-వేపాడ: గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజును, విజయనగరంలో ఆయన బంగ్లాలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా అవకాశం రావడం అదృష్టకరంగా భావిస్తున్నానని. నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాం ప్రసాద్ తెలుగుదేశం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నాగావళి నది ఉధృతిని పరిశీలించిన కలెక్టర్



విశాలాంధ్ర-రేగిడి: తుఫాన్ ప్రభావంతో ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా తోటపల్లి, మద్దువలస జలాశయాల గేట్లు ఒక్కసారిగా ఎత్తివేయడంతో నాగావళి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రేగిడి మండలం బొడ్డవలస గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న నాగావళి నదిని జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. నది ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ఎటువంటి అనర్థాలు జరగకుండా నాగావళి పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో ఆశయతో పాటు ఇతర అధికారులూ పాల్గొన్నారు.

వర్షానికి విద్యుత్ స్తంభాలు నేలమట్టం

తీవ్ర నష్టం వాటిల్లిన వైనం

విశాలాంధ్ర -వెంరక ముదిదాం: మండలంలో గర్భాం, సోమలింగాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు గురువారం వాయుగుండం ప్రభావంతో చినబంటుపల్లి, గర్భాం, కొత్తకర్ర గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో సుమారుగా 32 విద్యుత్ స్తంభాలు విరిగిపోయ్యాయి . రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు పై పడిపోవడంతో గురువారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడటంతో పలు గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. విద్యుత్ లేక బాడాం గ్రామంనకు త్రాగడానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులు పాలయ్యారు. కొత్త కర్ర గ్రామానికి సర్పంచ్ బూర్లె పార్వతి ప్రతినిధి బూర్లే సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మూడు ట్రాక్టర్లతో మంచినీరు సరఫరా చేయడం జరిగింది. పులిగుమ్మి గ్రామంలో చేతికి అందిన పంట తోటలు అరటి,మిరప నేలమట్టం అయిపోవడంతో రైతులు లభోదిబోమని అంటున్నారు. గ్రామంలో పిల్లలు దోమల బెడదభరించలేక నానా అవస్థలు గురయ్యారు. కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-మెంటాడ: వ్యవసాయ పరికరాల కొనుగోళ్లపై దేశవ్యాప్తం గా తగ్గిన జి.యస్.టి రేట్లతో రైతులకు ఊరట కలిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఏ.డి నిర్మల జ్యోతి తెలిపారు. శుక్రవారం మెంటాడ మండల కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జ్యోతి మాట్లాడుతూ %-% లి'రైతులు ఆధునిక పరికరాలను సులభంగా తక్కువ ధరకే పొందగలిగేలా కేంద్రం నిర్ణయించిన జి.యస్.టి తగ్గింపు ఒక గొప్ప సంస్కరణ. దీని ద్వారా వ్యవసాయంలో ఉత్పాదకత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గుతాయి" అన్నారు. అవగాహన సమావేశంలో రైతులు కొత్త పరికరాలపై వివరాలు తెలుసుకుని లిలిసూపర్ సేవింగ్స్ జి.యస్.టిలిలి వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారు. పరికరాల సరఫరాదారులు కూడా పాల్గొని రైతులకు డెమోలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విమల కుమారి, పి. శీనువాసరావు (విజయనగరం జిల్లా జి.యస్.టి.ఓ), ఏ.ఇ.ఓ ప్రియదర్శిని, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, ఏ.ఓ గోకుల్ కృష్ణ సంతోష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో అల్ట్రాటెక్ కార్మికుడు మృతి

విశాలాంధ్ర -కొత్తవలస : కొత్తవలస మండలం కంటకాపల్లి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అల్ట్రాటెక్ సిమెంట్ ఫాక్టరీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన హౌస్ కీపింగ్ విభాగంలో కార్మికుడిగా పనిచేస్తున్న బలిఘట్టం గ్రామవాసి తమడపు రాము(50) అనుమానస్పద స్థితిలో మృతిచెందిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. గురువారం దసరా పండుగ అయినప్పటికీ డ్యూటీ ఉండటంతో వెళ్లిన రాము ఫాక్టరీ సమీపంలో ఉన్న చెరువులో ఇలా శవమై తేలాడని మృతిని బంధువులు రోధిస్తున్నారు. ఈ మేరకు మృతిని భార్య వెంకటలక్ష్మి పోలీసులకు ఫిర్యాదుచేశారు. హౌస్ కీపింగ్ విభాగంలో ఫాక్టరీలోని షెడ్ల వద్ద మృతినితో పాటూ మరో ఇద్దరు గురువారం మధ్యాహ్నాం వరకూ క్లీనింగ్ పనులు చేశారని, కంటకాపల్లి వద్ద ఉన్న మరికొన్ని షెడ్లలో క్లీనింగ్ చేసేందుకు ఇద్దరు బైక్ పై వెళ్ళగా మృతుడు నడిచి చెరువుగట్టు మార్గం గూండా అక్కడికి నడిచి వెళ్లే సమయంలో ఏమి జరిగి ఉంటుందో అన్న అనుమానాలు బంధువుల్లో వ్యక్త మౌతున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు న్నారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాన్ని యాజమాన్యం అన్నివిధాలా ఆదుకోవాలంటూ వారు కోరుతున్నారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అమ్మవారి పండగ,ఉత్సవాలు ఘనంగా నిర్వహించండి : భీశెట్టి

జిల్లా ఎస్పీని కలిసిన పౌరవేదిక బృందం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లి అమ్మవారి పండగ,విజయనగర ఉత్సవాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ని కోరారు. జిల్లా కి నూతన ఎస్పీ గా బాధ్యత తీసుకున్న దామోదర్ ని పౌర వేదిక బృందం తో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు ఈ సందర్భంగా భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లా పై ఎస్పీ దామోదర్ కి సమగ్రమైన అవగాహన ఉందని గతంలో ఇక్కడే పని చెయ్యడంతో ప్రజా సమస్యలపై అవగాహన ఉందని అమ్మవారి పండుగలో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరామని,సిరి మాను మూడు సార్లు తిరిగిన తరువాత అమ్మవారి గుడి ప్రాంతంలో తీవ్రమైన రద్దీతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అదే సమయంలో కరెంటు కూడా ఉండదని ముందే తగిన చర్యలు తీసుకోవాలని, ఒక్కసారిగా గేట్లు తెరవడం ప్రమాదమని, వివిధ సమస్యలు వివరాలతో వినతిపత్రం ద్వారాఎస్పీ దృష్టి కి తీసుకు వచ్చామని,తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ.దామోదర్ హామీ ఇచ్చారని భీశెట్టి తెలిపారు. పౌర వేదిక కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరావు, తుమ్మగంటి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

5న బండి మహంకాళి అమ్మవారి ఊరేగింపు



విశాలాంధ్ర-గుర్ల : విజయనగరం జిల్లా గుర్ల మండలం ఆనందపురం గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. చంపావతి నది తీరాన పచ్చని తోటల మధ్య వెలసిన మహాశక్తి శ్రీ బండి మహంకాళి అమ్మవారి ఆలయం భక్తుల ఆరాధన కేంద్రంగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భంగా జరిగే అమ్మవారి వార్షికోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి ఆదివారం అమ్మవారి ఆలయానికి భక్తులు తరలి వచ్చి వంటలు చేసి ప్రసాదంగా భోజనాలు పంచుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. భక్తుల విశ్వాసం ప్రకారం అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరతాయని నమ్మకం ఉంది.పండగ సందర్భంగా ఆదివారం అమ్మవారి ఊరేగింపును గ్రామ పెద్దలు, యువతులు అద్భుతమైన లైటింగ్‌లు, సన్నాయి వాద్యాల గోషాలతో ప్రారంభిస్తారు. రాత్రంతా కొనసాగిన ఊరేగింపు సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు ముగిస్తారు. భక్తులు వీధులన్నీ నిండా "జై మహంకాళి" నినాదాలతో అమ్మవారిని దర్శించుకుంటారు. ఈ పండగను పైడితల్లమ్మ పండగకు ఒక రోజు ముందుగా జరపడం ఆనవాయితీ. అందువల్ల పక్క జిల్లాలు, పక్క గ్రామాలు వచ్చిన భక్తులు ముందుగా మహంకాళి అమ్మవారి పండగలో పాల్గొని, మరుసటి రోజు పైడితల్లమ్మ పండగను చూసి స్వగృహాలకు చేరుకుంటారు. ఆనందపురం గ్రామమంతా భక్తి వాతావరణంలో మునిగిపోతుంది. చంపావతి తీరాన వెలసిన బండి మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షం అందరినీ అలరించబోతుంది.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



విశాలాంధ్ర -రామభద్రపురం : మద్యం సీసా అనుకొని పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మకు చేసుకు న్నాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జన్ని వలస గ్రామానికి చెందిన పత్తి గుల్ల రామకృష్ణకు మద్యం సేవించే అలవాటు ఉంది. ఈనెల 2వ తేది న మద్యం సీసా కొనుక్కొని ఇంటి వద్ద ఉంచుకున్నాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రామకృష్ణ పొరపాటున తన ఇంటిలో ఉన్న పురుగుల మందు డబ్బాను మద్యం సేసా అనుకొని సేవించాడు. ఈ విషయాన్ని గమనించిన భార్య సింహాచలం అమ్మ రామకృష్ణను సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళింది. అక్కడ డాక్టర్లు ప్రాథమిక వైద్యము జరిపి మరింత మెరుగైన వైద్యం కొరకు విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ రామకృష్ణ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 7:30 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. భార్య సింహాచలం అమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఈయన రామభద్రపురంలో అల్ట్రాటెక్ సిమెంట్ గోడౌన్ లో రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు.

పోరంబోకు ప్రభుత్వ భూమి తక్షణమే ఖాళీ చేయాలి

తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర -గంట్యాడ: మండలం నీలావతి గ్రామం లో 160/23,198/2 సర్వే నెంబర్లలోనీ రస్తా పోరం బోకు ప్రభుత్వ భూమిలో పశువులశాలలు, కల్లాలు వేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలో ఉన్న 19 మంది రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు సదరు ఆక్రమణదారులకి గత రెండు నెలల వ్యవధి లో ఫారం-7 ,ఫారం- 6నోటీసులు చట్ట ప్రకారం జారీచేసి ఆక్రమణలను తొలగించవలసిందిగా గతంలో కూడా సమావేశం నిర్వహించారు. సదరు రస్తా పోరంబోకు ఆక్షేపనీయ ప్రభుత్వ భూమిగా ఉన్నందున .. ఎన్ని సంవత్సరాలు అనుభవంలో ఉన్నప్పటికీ హక్కులు రావని, కావున ఆక్రమణదారులందరూ చట్టాన్ని గౌరవించి సదర ఆక్రమణలను తొలగించవలసిందిగా అవగాహన కల్పిస్తూ మరొక సారి గ్రామసభను ఏర్పాటు చేయడమైనది. ఆక్రమణలను తొలగించని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలియచేయడమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,జడ్పీటీసీ, వగ్రి నరసింహ మూర్తి సర్పంచ్,నీలావతి గ్రామ పెద్దలు, ఆక్రమణలో ఉన్న రైతులు పాల్గొన్నారు.

14 ఏళ్ళ బాలిక అదృశ్యం

విశాలాంధ్ర-బాడంగి: మండలం వీర సాగరం గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక బుధవారం నుంచి కనిపించకుండా పోయిందని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. ఆమె తల్లి చిట్టెమ్మ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్ తెలియజేయాలని ఆయన కోరారు.

వేగవతి నదిలో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర -బాడంగి: వేగవతి నదిలో పడి యువకుడు మృతి చెందినట్టు ఎస్సై తారకేశ్వర రావు తెలిపారు. బొబ్బిలి పట్టణం కంచర వీధి కి చెందిన పి. యోగేశ్వరరావు జె రంగరాయపురం గ్రామ సమీపమున ఉన్న వేగవతి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయన శుక్రవారం కొట్టుకుపోయారు. ఆయన భవన మాల ధరించి ఉన్నారు.శనివారం ఉదయం బాడంగి మండలం అల్లు పాల్తేరు సమీపమున వేగవతి నదిలో మృతి చెంది స్థానికులకు కనిపించరు. మృతుడు తండ్రి వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

డీసీసీబీ ప్రభుత్వ స్థలం.. మీ సొంత జాగీర్ కాదు

-అహంకారం వద్దు.. హుందాగా ప్రవర్తించండి
- రాజకీయాలలో రాజీ పడేది లేదు
- డీసీసీబీ చైర్మన్ కిమిడినాగార్జున

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డీసీసీబీ వారి సొంత జాగిరా? ఏమిటీ అహంకార ధోరణి పైడిమాంబ సిరిమోనోత్సవ కార్యక్రమం ను డీసీసీబీ నుంచి వీక్షిస్తామని శాసన మండలి లో ప్రతి పక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ రెండు జిల్లాలు అధికారులకి లేఖ పంపారాని.. ఇది ఎలా సాధ్యంని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ప్రశ్నించారు. శుక్రవారం డీసీసీబీ కార్యాలయంలో నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి విషయం లో ప్రెష్మీట్ నిర్వహించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఎవరిని అడిగి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డీసీసీబీలో ఏర్పాటులు చేయమని కోరుతున్నారన్న విషయం ఆశ్చర్యం కలుగుతున్నదన్నారు. డీసీసీబీ అనేది ప్రభుత్వ రంగ సంస్థ అనే విషయం బొత్స మరచి పోయారా.. అని ప్రశ్నించారు. శాసన మండలిలో బొత్స సత్యనారాయణ వ్యవస్థలు గురించి, వలు విషయాలు పై మాట్లాడుతున్నారని, విజయనగరం డీసీసీబీ విషయం గురించి వచ్చినప్పుడు ఆయ కు డీసీసీబి ప్రైవేట్ స్థలం కాదు, ప్రభుత్వ స్థలం అనే విషయం మరిచిరా అంటూ నాగార్జున ప్రశ్నించారు. డీసీసీబీ చైర్మన్ గా తాను, డీసీఎంఎస్ చైర్మన్ గా గోంప కృష్ణ గారు, జిల్లాలో 94 ప్రాథమిక సహకార సంఘాలు అధ్యక్షులు, అదే విధంగా డీసీసీబీ అధికారులు అంతా పైడిమాంబ సిరిమనోత్సవాన్ని డీసీసీబీ నుంచి వీక్షించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డీసీసీబీ ప్రస్తుతం కూటమి ఆధ్వర్యంలో ఉందని, ఈ విషయం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరచి పోయారా అంటూ ధ్వజమేత్తారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అహంకార ధోరణి తో కాకుండా, ఈ విషయంను రాజకీయం చేయకుండా, హుందాగా వ్యహరించాలని డీసీసీబీ చైర్మన్ నాగార్జున సూచించారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలును తీవ్ర ఇబ్బందులుకు గురి చేశారుని అన్నారు. గత వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు అనే నేపంతో ఫీల్డ్ అసిస్టెంట్లు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను అక్రమంగా తొలిగించారు. అర్హులు అయినా టిడిపి కార్యకర్తలుకు పింఛన్ లు రద్దు చేశారు. ఇంట్లో శుభకార్యాలు వేరు. రాజకీయాలు వేరు అని నాగార్జున అన్నారు.

ఉత్సవాల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ రాం సుందర్‌రెడ్డి

ఉత్సవ ఏర్పాట్ల పై కలెక్టర్ తో చర్చించిన ఎం.పి, ఎమ్మెల్యే

పంట నష్టాలను వేగంగా అంచనా వేయాలి : ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం: విజయనగరం ఉత్సవాల ఏర్పాట్ల పై పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, స్థానిక శాసన సభ్యులు పూసపాటి అదితి గజపతి రాజు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ని కలెక్టర్ ఛాంబర్ లో కలిసి ఉత్సవాల పై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని , వెన్యూ ఇంచార్జ్ అధికారులంతా ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారని కలెక్టర్ పేర్కొన్నారు. అమ్మవారి గుడి నుండి బొంకుల దిబ్బ వరకు నిర్వహించే ర్యాలీని జిల్లా ఇంచార్జ్ మంత్రి వంగలపూడి అనిత హాజరై, ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులంతా ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలని కలెక్టర్ కోరారు. బొంకుల దిబ్బ వద్ద ప్రారంభం అయిన తర్వాత మిగిలిన అన్ని వేదికల్లో కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఎం.పి, ఎం.ఎల్.ఏ జిల్లా కలెక్టర్ ను అభినందించారు.భారీ వర్షాలకు దెబ్బ తిన్న పంటల నష్టాలను వేగంగా అంచనా వేసి పూర్తి స్థాయి నివేకను ప్రభుత్వానికి పంపాలని ఎం.పి అప్పలనాయుడు కలక్టర్ ను కోరారు. పడిపోయిన విద్యుత్ స్తంభాలను , చెరువు గేట్లను వెంటనే పునరుద్దరించాలని తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్రలో జిల్లాకు 2 రాష్ట్ర స్థాయి అవార్డులు, 48 జిల్లా స్థాయి అవార్డులు

విశాలాంధ్ర -విజయ నగరం: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర (SASA) కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డ్స్ 2025ను ప్రకటించిందని, అందులో భాగంగా మన జిల్లాకు రెండు రాష్ట్ర స్థాయి అవార్డులు 48 జిల్లాస్థాయి అవార్డు లు వచ్చాయని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. గురువారం గాంధీ జయంతి వేడుకలు అనంతరం నిర్వ హించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ తడి-పొడి చెత్త నిర్వహణ, ప్లాస్టిక్ తగ్గింపు, RRR (Reduce, Reuse, Recycle), సుస్థిర పద్ధతులు వంటి ప్రమాణాలపై నిర్వహించిన రేటింగ్ ఆధారంగా అవార్డుల ఎంపిక జరిగిందన్నారు. అందులో స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలు విభాగంలో ఎపిఇపిడిసిఎల్ కార్యాలయం, స్వచ్ఛ మున్సిపాలిటీలు విభాగంలో (50 వేల నుండి ఒక లక్ష జనాభా) బొబ్బిలి మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయి అవార్డులకు ఎంపిక కాగా జిల్లాస్థాయి అవార్డులకు 48 మంది ఎంపికయ్యారని కలెక్టర్ వివరించారు. అవార్డులకు ఎంపికైన వారందరికీ ఈనెల ఆరవ తేదీన ఒక ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులను ప్రధానం చేస్తారని కలెక్టర్ తెలిపారు. జిల్లాస్థాయి అవార్డులలో బెస్ట్ స్వచ్ఛత గ్రీన్ అంబాసిడర్లుగా బాడంగి మండలం తెంటు వలస పంచాయతీ నుండి బి భీమయ్య దాసు, విజయ నగరం మండలం చెల్లూరు పంచాయతీ జి అప్పన్న, చీపురుపల్లి మండలం కర్లాం పంచాయతీ నుండి బి అప్పలస్వామి, ఎల్ కోట మండలం పోతం పేట పంచాయతీ నుండి బోర దేముడు, గజపతినగరం మండలం గజపతినగరం పంచాయతీ నుండి డి మహంకాళి ఎంపిక కాగా బెస్ట్ స్వచ్ఛత ఎన్జీవో గా స్పార్క్ సొసైటీ ఎంపికైందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బెస్ట్ స్వచ్ఛత వారియర్స్ గా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అద్దాకుల కృష్ణారావు, దశమంతుల భాస్కరరావు, బొబ్బిలి మున్సిపాలిటీ నుండి బంగారి నాగరాజు, రాజాం మున్సిపాలిటీ నుండి పడాల వెంకటి, నెల్లిమర్ల మున్సిపాలిటీ నుండి పి పైడిరాజు ఎంపిక కాగా స్వచ్ఛ అంగన్వాడీలుగా భూసాయ వలస, గొల్లల వలస, జామి, మదనాపురం, రాకోడు అంగన్వాడి కేంద్రాలు ఎంపికయ్యాయని తెలిపారు. స్వచ్ఛ బస్ స్టేషన్గా రాజాం బస్ స్టేషన్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయంగా బొబ్బిలి సబ్ ట్రెజరీ ఆఫీస్ ఎంపిక య్యాయి. అదేవిధంగా స్వచ్ఛ గ్రామ పంచాయతీలుగా బాడంగి మండలం ఆకుల కట్ట, బొండపల్లి మండలం అంబటివలస, విజయనగరం మండలం ద్వారపూడి, భోగాపురం మండలం నందిగామ, గజపతినగరం మండలం తుమికాపల్లి ఎంపిక అయ్యాయని, స్వచ్ఛ ఆస్పత్రులుగా పూసపాటి రాగా పిహెచ్సి, రాజాం ఏరియా ఆసుపత్రి, గరివిడి పీహెచ్సీ ఎంపికయ్యాయి. అదేవిధంగా స్వచ్ఛ హాస్టల్స్‌గా పెరుమాలి సాంఘిక సంక్షేమ బాయ్స్ హాస్టల్, చీపురుపల్లి బీసీ కాలేజ్ గర్ల్స్ హాస్టల్, బొబ్బిలి జి టి దబ్బ్యూ ఆశ్రం స్కూల్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఇండస్ట్రీస్ విభాగంలో ఎస్ఎంఎస్ ఫార్మా సిటికల్స్, ధనిక ఆక్వా ఎక్స్పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహి ఎడిబుల్ ఆయిల్స్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ మున్సిపాలిటీగా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, స్వచ్ఛ రెసిడెన్షియల్ స్కూల్ గా వేపాడ గురుకులం, స్వచ్ఛ రైతుబజార్గా ఎస్.కోట రైతు బజార్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ స్కూల్స్ విభాగంలో రంగరాయపురం ఎంపీపీ స్కూల్, కొత్తపేట స్వామి వివేకానంద ఎంపీపీ స్కూల్, కుమరాం కేజీబీవీ, కొట్టక్కి జడ్పీ హైస్కూల్, కొత్తవలస అర్ధనాపాలెం ఏపీఎంఎస్ ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఎస్ఎల్ ఎఫ్ విభాగంలో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ నుండి అమ్మ జ్యోతి పిఎస్‌పిపిఎస్ లిమిటెడ్, బాబామెట్ట పి ఎస్ ఎస్ పి పి పి లిమిటెడ్, వైయస్సార్ అర్బన్ ఐకెపి పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం ఎంపికయ్యాయి. స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్లుగా విజయనగరం మండలం ద్వారపూడి, గజపతినగరం మండలం కాలం రాజుపేట, బాడంగి మండలం ముగడ, డెంకాడ మండలం పినతాడివాడ, గుర్ల మండలం పోలయవలస ఎంపికయ్యాయి అని కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా వారందరికీ అభినందనలు తెలిపారు.

కొత్తపెంటలో నీట మునిగిన అరటి పంటను ఎమ్మెల్యే బేబీనాయన పరిశీలన

విశాలాంధ్ర-బొబ్బిలి : దసరా పండుగ రోజు వీచిన గాలి, వర్షం కారణంగా మండలం కొత్తపెంట గ్రామంలో ఉన్న అరటితోటలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. చేతికి అందివచ్చిన పంట నీట మునగడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. విషయం తెలిసిన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే. కే.రంగారావు (బేబీ నాయన) వ్యవసాయ శాఖ అధికారులను తీసుకునివెళ్ళి పంట నష్టాన్ని పరీశీలన చేశారు. ప్రభుత్వం తమ కష్టాన్ని చూసి తగిన భరోసా కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరగా, సంబంధిత శాఖ పై అధికారులతో మాట్లాడి, రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బేబీనాయన వెంట గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారి మజ్జ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

ముంపు ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి పర్యటన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీ, పర్యావరణ ఇంజనీర్ సోమేశ్వరరావు పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో టి.బి.ఆర్ థియేటర్ రోడ్డులో పర్యటించారు. ఈనెల 2 నకురిసిన భారీ వర్షాలకు జలమయమైన టిబిఆర్ థియేటర్ రోడ్డును పరిశీలించారు. ఈ ఏరియా కు పైన ఉన్నటువంటి పొలాలలో గండి ఏర్పడి దిగువకు నీరు ప్రవహిస్తున్నట్లుగా గుర్తించి జెసిబి తో ఛానల్ తవ్వించి నీటిని భైరవ సాగరం చెరువులోకి వెళ్ళేటట్లుగా ఏర్పాటు చేశారు. రోడ్డుపైన ఉన్నటువంటి నీటిని భైరవ సాగరం చెరువులోకి మళ్లించే పనులను పరిశీలించి వారికి సూచనలు జారీ చేశారు.వర్షాలు కురుస్తున్నందున పురపాలక సంఘ పరిధిలో గల ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే త్రాగాల్సిందిగా ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కమిషనర్ ఎల్. రామలక్ష్మి కోరారు.

మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే విజయలక్ష్మి గజపతిరాజు

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్: విజయనగరం పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా ఆ మహాత్మునికి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అతిథి విజయలక్ష్మి గజపతిరాజు కూటమి నాయకులతో కలిసి పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆయనకు నివాళులర్పించిన ఎమ్మెల్యే, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. జాతిపిత ఆలోచనలు, సత్యం-అహింస సిద్ధాంతాలు నేటి తరానికి మార్గదర్శకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ వేడుకల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలదండలు అర్పించారు.

నేడు ఆటో డ్రైవర్ల సేవలో...

-16,312 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి - కలెక్టర్ రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం: ఈనెల నాలుగవ తేదీ శనివారం ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం స్థానిక మోసానిక్ టెంపుల్ ప్రాంగణంలో నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యులు విజయవాడ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని, జిల్లాలోని ఏడు నియోజకవర్గాల పరిధిలో కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు. జిల్లావ్యాప్తంగా 16312 మంది ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందని, ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

జిఎస్టి తగ్గుదలతో ఉపయోగాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే కిమిడి

విశాలాంధ్ర-చీపురుపల్లి : సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి లో వైశ్య వర్తక కల్యాణ మండపంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో చీపురుపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు కమిటీ కళా వెంకట్రావు, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జి.ఎస్.టి , తగ్గుదల ఉపయోగాలను గ్రామస్తులకు వివరించారు.. తధనంతరం వివిధ వ్యాపార దుకాణాలు కు ట్రాక్టర్ పై ర్యాలీగా వెళ్లి కూటమి ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీ పై ప్రతి ఒక్కరికి ఆయన అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా.. కళావెంకట రావు మాట్లాడుతూ. పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డిఏ ప్రభుత్వం. మంచి బహుమతి అందజేసింది అన్నారు.. ప్రతి కుటుంబానికి 15,000 వేలు వరకు ఆదా!.వినియోగదారుల వస్తువులపై జీఎస్టీ 28% నుంచి 18%కి తగ్గించడంతో టీవీలు, ఫ్రిజ్‌లు, ఏసీలు, డిష్ వాషర్లు వంటి 375 వస్తువులు ఇప్పుడు మరింత సరసమైన ధరల్లో అందుబాటులోకి రానున్నాయి అన్నారు...ఈ నిర్ణయం మధ్యతరగతి కుటుంబాలకు గృహ సౌకర్యాలను సులభతరం చేయడమే కాకుండా జీవన ప్రమాణాన్ని పెంపొందిస్తుంది అని అన్నారు. , దేశీయ తయారీ పరిశ్రమకు ఊతమిచ్చి వినియోగదారుల డిమాండ్‌ను పెంచడంలో కూడా సహాయపడుతుంది" అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు. తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కే త్రిమూర్తులు రాజు రౌతు కామ నాయుడు, నారాయణరావు గవిడి నాగరాజు, పొట్నూరు నర్సింగరావు పొట్నూరు త్రినాధరావు,, ప్రభాకర్ రావు కూటమి నాయకులు, అధికారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

గోవా గవర్నర్ ను కలిసిన ఎమ్మెల్యే కోళ్ళ..

విశాలాంధ్ర-వేపాడ: గోవా రాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజును, విజయనగరంలో ఆయన బంగ్లాలో ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడిన అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్‌గా అవకాశం రావడం అదృష్టకరంగా భావిస్తున్నానని. నాకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పలరాం ప్రసాద్ తెలుగుదేశం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నాగావళి నది ఉధృతిని పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-రేగిడి: తుఫాన్ ప్రభావంతో ఎగువప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల కారణంగా తోటపల్లి, మడ్డువలస జలాశయాల గేట్లు ఒక్కసారిగా ఎత్తివేయడంతో నాగావళి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో శుక్రవారం రేగిడి మండలం బొడ్డవలస గ్రామ సమీపంలో ప్రవహిస్తున్న నాగావళి నదిని జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. నది ఉధృతంగా ప్రవహిస్తున్న తరుణంలో ఎటువంటి అనర్థాలు జరగకుండా నాగావళి పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఆర్డీవో ఆశయతో పాటు ఇతర అధికారులూ పాల్గొన్నారు.

వర్షానికి విద్యుత్ స్తంభాలు నేలమట్టం

తీవ్ర నష్టం వాటిల్లిన వైనం

విశాలాంధ్ర -మెరక ముడిదాం: మండలంలో గర్భాం, సోమలింగాపురం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాలకు గురువారం వాయుగుండం ప్రభావంతో చినబంటుపల్లి, గర్భాం, కొత్తకర్ర గ్రామాలతో పాటు మరికొన్ని గ్రామాల్లో సుమారుగా 32 విద్యుత్ స్తంభాలు విరిగిపోయ్యాయి . రోడ్డు ప్రక్కన ఉన్న చెట్లు, విద్యుత్ స్తంభాలు పై పడిపోవడంతో గురువారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడటంతో పలు గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. విద్యుత్ లేక బాడాం గ్రామంనకు త్రాగడానికి నీరు లేక ప్రజలు ఇబ్బందులు పాలయ్యారు. కొత్త కర్ర గ్రామానికి సర్పంచ్ బూర్లె పార్వతి ప్రతినిధి బూర్లే సురేష్ కుమార్ ఆధ్వర్యంలో మూడు ట్రాక్టర్లతో మంచినీరు సరఫరా చేయడం జరిగింది. పులిగుమ్మి గ్రామంలో చేతికి అందిన పంట తోటలు అరటి,మిరప నేలమట్టం అయిపోవడంతో రైతులు లభోదిబోమని అంటున్నారు. గ్రామంలో పిల్లలు దోమల బెడదభరించలేక నానా అవస్థలు గురయ్యారు. కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రైతులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర-మెంటాడ: వ్యవసాయ పరికరాల కొనుగోళ్లపై దేశవ్యాప్తం గా తగ్గిన జి.యస్.టి రేట్లతో రైతులకు ఊరట కలిగే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ ఏ.డి నిర్మల జ్యోతి తెలిపారు. శుక్రవారం మెంటాడ మండల కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి జి.కృష్ణ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల జ్యోతి మాట్లాడుతూ %-% లి'రైతులు ఆధునిక పరికరాలను సులభంగా తక్కువ ధరకే పొందగలిగేలా కేంద్రం నిర్ణయించిన జి.యస్.టి తగ్గింపు ఒక గొప్ప సంస్కరణ. దీని ద్వారా వ్యవసాయంలో ఉత్పాదకత పెరగడంతో పాటు ఖర్చులు తగ్గుతాయి" అన్నారు. అవగాహన సమావేశంలో రైతులు కొత్త పరికరాలపై వివరాలు తెలుసుకుని లిలిసూపర్ సేవింగ్స్ జి.యస్.టిలిలి వల్ల కలిగే ప్రయోజనాలను అర్థం చేసుకున్నారు. పరికరాల సరఫరాదారులు కూడా పాల్గొని రైతులకు డెమోలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విమల కుమారి, పి. శీనువాసరావు (విజయనగరం జిల్లా జి.యస్.టి.ఓ), ఏ.ఇ.ఓ ప్రియదర్శిని, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు, ఏ.ఓ గోకుల్ కృష్ణ సంతోష్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అనుమానస్పద స్థితిలో అల్ట్రాటెక్ కార్మికుడు మృతి

విశాలాంధ్ర -కొత్తవలస : కొత్తవలస మండలం కంటకాపల్లి సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న అల్ట్రాటెక్ సిమెంట్ ఫాక్టరీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన హౌస్ కీపింగ్ విభాగంలో కార్మికుడిగా పనిచేస్తున్న బలిఘట్టం గ్రామవాసి తమడపు రాము(50) అనుమానస్పద స్థితిలో మృతిచెందిన ఘటన శుక్రవారం వెలుగు చూసింది. గురువారం దసరా పండుగ అయినప్పటికీ డ్యూటీ ఉండటంతో వెళ్లిన రాము ఫాక్టరీ సమీపంలో ఉన్న చెరువులో ఇలా శవమై తేలాడని మృతిని బంధువులు రోధిస్తున్నారు. ఈ మేరకు మృతిని భార్య వెంకటలక్ష్మి పోలీసులకు ఫిర్యాదుచేశారు. హౌస్ కీపింగ్ విభాగంలో ఫాక్టరీలోని షెడ్ల వద్ద మృతినితో పాటూ మరో ఇద్దరు గురువారం మధ్యాహ్నం వరకూ క్లీనింగ్ పనులు చేశారని, కంటకాపల్లి వద్ద ఉన్న మరికొన్ని షెడ్లలో క్లీనింగ్ చేసేందుకు ఇద్దరు బైక్ పై వెళ్ళగా మృతుడు నడిచి చెరువుగట్టు మార్గం గూండా అక్కడికి నడిచి వెళ్లే సమయంలో ఏమి జరిగి ఉంటుందో అన్న అనుమానాలు బంధువుల్లో వ్యక్త మౌతున్నాయి. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు న్నారు. పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబాన్ని యాజమాన్యం అన్నివిధాలా ఆదుకోవాలంటూ వారు కోరుతున్నారు. ఈ మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అమ్మవారి పండగ,ఉత్సవాలు ఘనంగా నిర్వహించండి : భీశెట్టి

జిల్లా ఎస్పీని కలిసిన పౌరవేదిక బృందం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : ఉత్తరాంధ్ర కల్పవల్లి పైడితల్లి అమ్మవారి పండగ,విజయనగర ఉత్సవాలు పోలీసు శాఖ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఘనంగా నిర్వహించాలని జిల్లా పౌర వేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ని కోరారు. జిల్లా కి నూతన ఎస్పీ గా బాధ్యత తీసుకున్న దామోదర్ ని పౌర వేదిక బృందం తో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు ఈ సందర్భంగా భీశెట్టి విలేకరులతో మాట్లాడుతూ విజయనగరం జిల్లా పై ఎస్పీ దామోదర్ కి సమగ్రమైన అవగాహన ఉందని గతంలో ఇక్కడే పని చెయ్యడంతో ప్రజా సమస్యలపై అవగాహన ఉందని అమ్మవారి పండుగలో వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని కోరామని,సిరి మాను మూడు సార్లు తిరిగిన తరువాత అమ్మవారి గుడి ప్రాంతంలో తీవ్రమైన రద్దీతో ప్రజలు ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు పడుతున్నారని అదే సమయంలో కరెంటు కూడా ఉండదని ముందే తగిన చర్యలు తీసుకోవాలని, ఒక్కసారిగా గేట్లు తెరవడం ప్రమాదమని, వివిధ సమస్యలు వివరాలతో వినతిపత్రం ద్వారాఎస్పీ దృష్టి కి తీసుకు వచ్చామని,తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ.దామోదర్ హామీ ఇచ్చారని భీశెట్టి తెలిపారు. పౌర వేదిక కార్యదర్శి జలంత్రి రామచంద్ర రాజు,వర్కింగ్ ప్రెసిడెంట్ పిడకల ప్రభాకరరావు, తుమ్మగంటి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

5న బండి మహంకాళి అమ్మవారి ఊరేగింపు

విశాలాంధ్ర-గుర్ల : విజయనగరం జిల్లా గుర్ల మండలం ఆనందపురం గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. చంపావతి నది తీరాన పచ్చని తోటల మధ్య వెలసిన మహాశక్తి శ్రీ బండి మహంకాళి అమ్మవారి ఆలయం భక్తుల ఆరాధన కేంద్రంగా నిలుస్తోంది. ప్రతి సంవత్సరం దసరా పండగ సందర్భంగా జరిగే అమ్మవారి వార్షికోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతి ఆదివారం అమ్మవారి ఆలయానికి భక్తులు తరలి వచ్చి వంటలు చేసి ప్రసాదంగా భోజనాలు పంచుకోవడం ఆనవాయితీగా కొనసాగుతోంది. భక్తుల విశ్వాసం ప్రకారం అమ్మవారిని దర్శించుకుంటే కోరికలు నెరవేరతాయని నమ్మకం ఉంది.పండగ సందర్భంగా ఆదివారం అమ్మవారి ఊరేగింపును గ్రామ పెద్దలు, యువతులు అద్భుతమైన లైటింగ్‌లు, సన్నాయి వాద్యాల గోషాలతో ప్రారంభిస్తారు. రాత్రంతా కొనసాగిన ఊరేగింపు సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు ముగిస్తారు. భక్తులు వీధులన్నీ నిండా "జై మహంకాళి" నినాదాలతో అమ్మవారిని దర్శించుకుంటారు.ఈ పండగను పైడితల్లమ్మ పండగకు ఒక రోజు ముందుగా జరపడం ఆనవాయితీ. అందువల్ల పక్క జిల్లాలు, పక్క గ్రామాలు వచ్చిన భక్తులు ముందుగా మహంకాళి అమ్మవారి పండగలో పాల్గొని, మరుసటి రోజు పైడితల్లమ్మ పండగను చూసి స్వగృహాలకు చేరుకుంటారు. ఆనందపురం గ్రామమంతా భక్తి వాతావరణంలో మునిగిపోతుంది. చంపావతి తీరాన వెలసిన బండి మహంకాళి అమ్మవారి కరుణాకటాక్షం అందరినీ అలరించబోతుంది.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య



విశాలాంధ్ర -రామభద్రపురం : మద్యం సీసా అనుకొని పురుగుల మందు తాగి ఒక వ్యక్తి ఆత్మకు చేసుకు న్నాడని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జన్ని వలస గ్రామానికి చెందిన పత్తి గుల్ల రామకృష్ణకు మద్యం సేవించే అలవాటు ఉంది. ఈనెల 2వ తేది న మద్యం సీసా కొనుక్కొని ఇంటి వద్ద ఉంచుకున్నాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న రామకృష్ణ పొరపాటున తన ఇంటిలో ఉన్న పురుగుల మందు డబ్బాను మద్యం సీసా అనుకొని సేవించాడు. ఈ విషయాన్ని గమనించిన భార్య సింహాచలం అమ్మ రామకృష్ణను సాలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళింది. అక్కడ డాక్టర్లు ప్రాథమిక వైద్యము జరిపి మరింత మెరుగైన వైద్యం కొరకు విజయనగరం కేంద్ర ఆస్పత్రికి తరలించారు. అక్కడ రామకృష్ణ చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 7:30 గంటల ప్రాంతంలో మృతి చెందాడు. భార్య సింహాచలం అమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. ఈయన రామభద్రపురంలో అల్ట్రాటెక్ సిమెంట్ గోడౌన్ లో రోజువారి కూలీగా పనిచేస్తున్నాడు.

పోరంబోకు ప్రభుత్వ భూమి తక్షణమే ఖాళీ చేయాలి

తహసిల్దార్ నీలకంఠేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర -గంట్యాడ: మండలం నీలావతి గ్రామం లో 160/23,198/2 సర్వే నెంబర్లలోనీ రస్తా పోరం బోకు ప్రభుత్వ భూమిలో పశువులశాలలు, కల్లాలు వేసుకొని గత కొన్ని సంవత్సరాలుగా ఆక్రమణలో ఉన్న 19 మంది రైతులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు సదరు ఆక్రమణదారులకి గత రెండు నెలల వ్యవధి లో ఫారం-7 ,ఫారం- 6నోటీసులు చట్ట ప్రకారం జారీచేసి ఆక్రమణలను తొలగించవలసిందిగా గతంలో కూడా సమావేశం నిర్వహించారు. సదరు రస్తా పోరంబోకు ఆక్షేపనీయ ప్రభుత్వ భూమిగా ఉన్నందున .. ఎన్ని సంవత్సరాలు అనుభవంలో ఉన్నప్పటికీ హక్కులు రావని, కావున ఆక్రమణదారులందరూ చట్టాన్ని గౌరవించి సదర ఆక్రమణలను తొలగించవలసిందిగా అవగాహన కల్పిస్తూ మరొక సారి గ్రామసభను ఏర్పాటు చేయడమైనది. ఆక్రమణలను తొలగించని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలియచేయడమైంది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు,జడ్పీటీసీ, వగ్రి నరసింహ మూర్తి సర్పంచ్,నీలావతి గ్రామ పెద్దలు, ఆక్రమణలో ఉన్న రైతులు పాల్గొన్నారు.

14 ఏళ్ళ బాలిక అదృశ్యం

విశాలాంధ్ర-బాడంగి: మండలం వీర సాగరం గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలిక బుధవారం నుంచి కనిపించకుండా పోయిందని ఎస్సై తారకేశ్వరరావు తెలిపారు. ఆమె తల్లి చిట్టెమ్మ గురువారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. బాలిక ఆచూకీ తెలిసిన వారు పోలీస్ స్టేషన్ తెలియజేయాలని ఆయన కోరారు.

వేగవతి నదిలో పడి యువకుడు మృతి

విశాలాంధ్ర-బాడంగి: వేగవతి నదిలో పడి యువకుడు మృతి చెందినట్టు ఎస్సై తారకేశ్వర రావు తెలిపారు. బొబ్బిలి పట్టణం కంచర వీధి కి చెందిన పి. యోగేశ్వరరావు జె రంగరాయపురం గ్రామ సమీపమున ఉన్న వేగవతి నదిలో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు ఆయన శుక్రవారం కొట్టుకుపోయారు. ఆయన భవన మాల ధరించి ఉన్నారు.శనివారం ఉదయం బాడంగి మండలం అల్లు పాల్తేరు సమీపమున వేగవతి నదిలో మృతి చెంది స్థానికులకు కనిపించరు. మృతుడు తండ్రి వీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

డీసీసీబీ ప్రభుత్వ స్థలం.. మీ సొంత జాగీర్ కాదు

-అహంకారం వద్దు.. హుందాగా ప్రవర్తించండి

- రాజకీయాలలో రాజీ పడేది లేదు

- డీసీసీబీ చైర్మన్ కిమిడినాగార్జున

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డీసీసీబీ వారి సొంత జాగిరా? ఏమిటీ అహంకార ధోరణి పైడిమాంబ సిరిమానోత్సవ కార్యక్రమం ను డీసీసీబీ నుంచి విక్షిస్తామని శాసన మండలి లో ప్రతి పక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ రెండు జిల్లాలు అధికారులకి లేఖ పంపారాని.. ఇది ఎలా సాధ్యంని డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున ప్రశ్నించారు. శుక్రవారం డీసీసీబీ కార్యాలయంలో నాగార్జున విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఇలాంటి విషయం లో ప్రెష్మీట్ నిర్వహించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఎవరిని అడిగి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ డీసీసీబీలో ఏర్పాటులు చేయమని కోరుతున్నారన్న విషయం ఆశ్చర్యం కలుగుతున్నదన్నారు. డీసీసీబీ అనేది ప్రభుత్వ రంగ సంస్థ అనే విషయం బొత్స మరచి పోయారా.. అని ప్రశ్నించారు. శాసన మండలిలో బొత్స సత్యనారాయణ వ్యవస్థలు గురించి, పలు విషయాలు పై మాట్లాడుతున్నారని, విజయనగరం డీసీసీబీ విషయం గురించి వచ్చినప్పుడు ఆయ కు డీసీసీబి ప్రైవేట్ స్థలం కాదు, ప్రభుత్వ స్థలం అనే విషయం మరిచిరా అంటూ నాగార్జున ప్రశ్నించారు. డీసీసీబీ చైర్మన్ గా తాను, డీసీఎంఎస్ చైర్మన్ గా గోంప కృష్ణ గారు, జిల్లాలో 94 ప్రాథమిక సహకార సంఘాలు అధ్యక్షులు, అదే విధంగా డీసీసీబీ అధికారులు అంతా పైడిమాంబ సిరిమనోత్సవాన్ని డీసీసీబీ నుంచి వీక్షించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. డీసీసీబీ ప్రస్తుతం కూటమి ఆధ్వర్యంలో ఉందని, ఈ విషయం ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మరచి పోయారా అంటూ ధ్వజమేత్తారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అహంకార ధోరణి తో కాకుండా, ఈ విషయంను రాజకీయం చేయకుండా, హుందాగా వ్యహరించాలని డీసీసీబీ చైర్మన్ నాగార్జున సూచించారు. గ్రామ స్థాయిలో కార్యకర్తలును తీవ్ర ఇబ్బందులుకు గురి చేశారుని అన్నారు. గత వైసిపి పాలనలో టిడిపి కార్యకర్తలు అనే నేపంతో ఫీల్డ్ అసిస్టెంట్లు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులను అక్రమంగా తొలిగించారు. అర్హులు అయినా టిడిపి కార్యకర్తలుకు పింఛన్ లు రద్దు చేశారు. ఇంట్లో శుభకార్యాలు వేరు. రాజకీయాలు వేరు అని నాగార్జున అన్నారు.